విషయము నెం 2 :

రి.క.నెం.1995/87-ఇ.ఎం-2.

విషయము :- కేటాయింపులు - జాయింటు కలెక్టరు వారి గృహము మరియు క్యాంపు ఆఫీసు నిర్మాణమునకు డబ్ హౌస్ ఆవరణ, బీచ్ రోడ్ విశాఖపట్నంలో స్థల కేటాయింపు గురించి.

---

విశాఖపట్నం జాయింటు కలెక్టరు వారు యిప్పటి వరకు తమ అధికార గృహము మరియు క్యాంపు కార్యాలయము కలిగి యుండలేదు. సదరు గృహ నిర్మాణమునకు అనేక స్థలములు చూచినను ఏ ఒక్కటి కూడా సరియైనది కానందున యిప్పటి వరకు ఖరారు చేయబడలేదు. స్థల నిర్ణయము జరుగనందున సదరు గృహ నిర్మాణమునకు ప్రభుత్వం వారు మంజూరు చేసిన ద్రవ్యము కాలాతీతమగుచున్నది. కావున జాయింటు కలెక్టరు, విశాఖపట్నం వారు తమ లేఖ తే/13-05-1987దీ నందు విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ వారికి టి.యస్.నెం.971 బీచ్ రోడ్డు దగ్గరగా కల డబ్ హౌస్ ఆవరణ యందు తమ గృహ నిర్మాణమునకు 1500 నుండి 1600 గజముల స్థలము కేటాయించుటకు దానికి బదులుగా సర్కారు వారి స్థలము విశాఖ నగరాభివృద్ధి సంస్థకు కేటాయించు నిమిత్తము కోరిరి. మరియు సదరు స్థలమును ఎక్జిక్యూటివ్ యింజనీరు, రోడ్లు మరియు భవనముల శాఖ వారికి జాయింటు కలెక్టరు వారి అధికార గృహము మరియు క్యాంపు కార్యాలయపు నిర్మాణమునకు అప్పగించవలసినదిగా కోరిరి.

విశాఖ నగరాభివృద్ధి సంస్థ అధ్యక్షులు అయిన జిల్లా కలెక్టరు గారు జాయింటు కలెక్టరు, విశాఖపట్నం, విశాఖ నగరాభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షులు అందరు కలిసి సదరు స్థలమును తనిఖీ చేసి డబ్ భవనము దగ్గరగా వున్నటువంటి అవార్డు నెం.3/69, తే/10-02-1969 భూ అధిగ్రహణ చేసిన స్థలములో కొంత భాగమును జాయింటు కలెక్టరు వారి అధికార గృహ నిర్మాణమునకు నిర్ణయము తీసుకొని యున్నారు. దానికి బదులుగా యివ్వతలచిన సర్కారు భూమిని తదుపరి యిచ్చుటకు ఒప్పుకొని యున్నారు. సదరు నిర్ణయించిన భూమిని ఎక్జిక్యూటివ్ యింజనీరు, రోడ్లు మరియు భవనముల శాఖ వారికి అప్పగించవలసినదిగా నిర్ణయించిరి.

పైన ఉదహరించిన అత్యవసర పరిస్థితుల వలన విశాఖ నగరాభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షుల వారు తమ కార్యనిర్వహణపు ఉత్తర్వు నం.1995/87-ఇయమ్-2, తే/13-05-1987దీ నందు టి.యస్.నెం.971/2పెక లో డబ్ హౌస్ దగ్గర అవార్డు నెం.3/69, తే/10-02-1969 భూ అధిగ్రహణ చేసిన స్థలములో భాగము అయిన దానిని విశాఖపట్నం రెవెన్యూ విభాగము (జిల్లా కలెక్టరు వారికి) 1500 గజముల స్థలమును జాయింటు కలెక్టరు వారి అధికార గృహ నిర్మాణమునకు కేటాయించుట జరిగినది. కాని సదరు స్థలమును సరిహద్దులు నిర్ధారించినప్పుడు 1534 గజములుగా నిర్ధారించబడినది.

కావున పై విషయము నందు విశాఖ నగరాభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షుల వారు గైకొనబడిన నిర్ణయమును ఆమోదించవలసినదిగా కేటాయింపు సంఘము వారిని కోరడమైనది.

2.

2 ఉపాధ్యక్షులు మరియు కమీషనరు, నగరపాలక సంస్థ వారు ఈ సమస్యను మరల క్షుణ్ణంగా పరిశీలించి ప్రత్యామ్నాయ స్థలము యొక్క అవకాశములు చూడవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

అధ్యక్షులు